


## బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో సరికొత్త ఐఫోన్

## 17 సిరీస్ ఆవిష్కరణ

3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 20, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com




## మహిళా సాధికారతకు..

# పెద్దపీట

- మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షతోపాటు వారి వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు
- దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలో గల మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దానసరి అనసూయ సీతక్క తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి,మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి సీతారామచంద్రన్,ఉమెన్ కార్పొరేషన్ ఎండి శ్రీ చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మహిళా

వివరాలు 6లో..

## మహిళలకు ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

### -జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) : భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.

3లో..

## నగరంలో ఇంధన సమర్ధతపై సీఐఐ-జీబీసీ సదస్సు

### -'పరిశ్రమ-విద్యాసంస్థల' అనుసంధానానికి కీలక ముందడుగు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ-జీబీసీ) కలిసి హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో 24వ ఇంధన సామర్థ్య సదస్సు-20 25లో భాగంగా ఒక ఎకమడిక్ పేపర్ ప్రజంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించాయి. పరిశ్రమకు చెందిన నిపుణుల నుంచి పోస్ గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీ స్కాలర్లు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు అంతా

వివరాలు 5లో..

# జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**- జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలి**
**- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజెఎఫ్ ప్రధాన లక్ష్యం**
**- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన**
**- మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్**
**- టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు**
**- ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి)** ఈనెల 26న కందుకూరులో నిర్వహించే టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభలను విజయవంతం చేయాలని మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ అన్నారు. శుక్రవారం నాడు బడంగ్ పేట మున్సిపల్ లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మహేశ్వరం నియోజకవర్గం యూనియన్ అధ్యక్షుడు తడక నరసింహ, కార్యదర్శి సురేందర్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు పనిచేసినప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం విఫలం అయ్యాయని అన్ని సంఘాల కన్నా భిన్నంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రధాన ఎజెండాగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని అన్నారు.

జిల్లా మహాసభలను ఎంతో వైభవంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొందరు ఈ మహాసభలను ఇబ్బందులు పెట్టాలని కుట్రలు చేస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఇబ్బందులు పెట్టిన మహాసభలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం వారి సమస్యలను జిల్లా మహాసభల సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చండీశ్వర్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షులు తడక నర్సింహా, కార్యదర్శి సురేందర్,సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠధామాలు సందర్శించిన కాంగ్రెస్ అధ్యక్షులు

**- మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులకు వినతి**



**ఘట్ కేసర్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వైకుంఠ దామాలను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్థానిక వైకుంఠ దామాల నిర్వాహకులతో కలిసి సందర్శించారు. కరెంటు స్థంబాలు, సరైన లైట్లు లేకపోవడం,స్నానాల గదులకు తలుపులు లేకపోవడం వంటి మౌలిక వసతులు సరిగ్గా లేకపోవడం నేరుగా గమనించారు. తుంగతుర్తి రవి వెంటనే ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్, డీ. ఈ, ఏ. ఈ, సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి,రెండు నెలలలోపు కార్పొరేషన్ పరిధిలోని అన్ని స్మశాన వాటికల్లో లైట్లు,వాటి నిర్వహన,తాగునీటి సదుపాయం వంటి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన అంతిమయాత్ర కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని,అందుకోసం వైకుంఠ దామాలలో అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండాలి,ఎక్కడా నిర్లక్ష్యం జరగకూడదని అన్నారు. తక్షణం స్పందించి అధికారులతో పరిశీలించి త్వరలో ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్

**వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం**
**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ తో సంప్రదించి,ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హైడ్రా టీంను రంగం లోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు. ఈ సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ “ఓట్ల– రాజకీయం” చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్,కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# నగరంలో ఇంధన సమర్ధతపై సీఐఐ-జీబీసీ సదస్సు

**-‘పరిశ్రమ-విద్యాసంస్థల’ అనుసంధానానికి కీలక ముందడుగు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ–జీబీసీ) కలిసి హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో 24వ ఇంధన సామర్థ్య సదస్సు–2025లో భాగంగా ఒక ఎకమడిక్ పేపర్ ప్రజంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించాయి. పరిశ్రమకు చెందిన నిపుణుల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీ స్కాలర్లు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు అంతా ఒకచోట కలిసి తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడే టెక్నాలజీలు, ఇంధన సామర్థ్యంపై దృష్టిపెట్టేలా అత్యాధునిక పరిశోధనను ఇక్కడ ప్రదర్శించారు. ఈ ప్రజంటేషన్లలో పారిశ్రామిక ఇంధన సమర్ధత, నెట్ జీరో వ్యూహాలు, పునరుద్ధరణీయ ఇంధన వాడకం, గ్రీన్ హైడ్రోజన్, కార్బన్ క్యాప్చర్, వేస్ట్ హీట్ రికవరీ తదితరాలు ఉన్నాయి. పరిశ్రమ, విద్యాసంస్థల నిపుణులతో కూడిన ప్యానల్ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత కొన్ని పరిశోధన పత్రాలను ఎంపికచేశారు. ఇందుకోసం వాటిలో ఉన్న ఆవిష్కరణ, స్కేలబులిటీ, అవిచూపగలిగే ప్రభావం లాంటి అంశాలను ప్రమాణంగా తీసుకున్నారు. విజేతలు పైలట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా ప్రముఖ పరిశ్రమల భాగస్వాములతో కలిసి పనిచేసేందుకు ప్రోత్సహిస్తారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బస్తి దావఖాన, పార్క్‌లో ఉన్న 2.5 టన్నుల వ్యర్థాలను తొలగించిన బిజెపి నాయకులు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూకట్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ (పక్వాడ) లో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ బస్తి దవాఖానా, హెచ్ఎండిఏ పార్క్, రోడ్లమీద ఉన్న దాదాపు 2. 5 టన్నుల వ్యర్థాలను బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరు చెత్త వేయవద్దు అని, ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలలో వేయాలని ప్రజలకు సూచించారు. రోడ్లమీద చెత్తను వేయడం వలన వ్యర్థ పదార్థాలు కూలిపోయి అనారోగ్యల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి, జిఎస్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేవైఎం సాయి, వాయిస్ ప్రెసిడెంట్ కవిత, వాయిస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సీనియర్ నాయకుడు మురళీ, మహిళా మోర్చా సంధ్య, రజినీ, అరుణ, సుకనియా, కిషోర్, నరేష్, విక్రమ్, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని స్వచ్ఛ భారత్ అభియాన్ ని విజయవంతం చేశారు.



# ఘనంగా హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్ లో హెచ్ఎంటి హిల్స్ లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో, నాయకులతో కలిసి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనే నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, పెద్ద భాస్కర్, వాళ హరీష్ రావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, రాంబాబు రాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

# కలం వీరునికి జన్మదిన శుభాకాంక్షలు.

## కూకట్ పల్లి జర్నలిస్ట్ ల సమక్షంలో న్యూస్ ఎక్స్ప్రెస్ ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం లో న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దిన పత్రిక ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు తెల్ల హరికృష్ణ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పత్రికా విలేఖర్ల సమక్షంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, రాసే ప్రతీ అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతూ, పెన్ను ను గన్ను గా మలిచి అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించి పత్రికా రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ పరమేష్ తో పాటు న్యూస్ ఎక్స్ ప్రెస్ కూకట్ పల్లి రిపోర్టర్ షబ్బీర్, కూకట్ పల్లి రిపోర్టులు నాగరాజు, శ్యామ్ సుందర్, పంతం వెంకట ేష్, కుల్ల రాజు, నగేష్, అంజి బాబు, కోటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బజాజ్ ఎలక్ట్రానిక్స్ లో సరికొత్త ఐఫోన్ 17 సిరీస్ ఆవిష్కరణ

**సోమాజిగూడ, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)** : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, తన అన్ని స్టోర్లలో సరికొత్త ఐఫోన్ 17 సిరీస్ ఆవిష్కరించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా లైనప్ డిస్ప్లే, పనితీరు మరియు కెమెరా టెక్నాలజీలో సాటిలేని పురోగతిని తీసుకువస్తుంది, స్మార్ట్ఫోన్లకు కొత్త బెంచ్మార్క్ను నిర్దేశిస్తుందన్నారు. బజాజ్ ఎలక్ట్రానిక్స్ లో ఐఫోన్ 17 సిరీస్ యొక్క అద్భుతమైన డిజైన్ మరియు శక్తివంతమైన ఫీచర్లను ఉన్నాయన్నారు. కొత్త ఐఫోన్ 17 సిరీస్ ఇప్పుడు అన్ని బజాజ్ ఎలక్ట్రానిక్స్ స్టోర్లలో అందుబాటులో ఉంది. ఈరోజే మీ సమీపంలోని అవుట్లెట్ను సందర్శించి స్మార్ట్ఫోన్ టెక్నాలజీ భవిష్యత్తును ఆనందించండి అని అన్నారు. ఐఫోన్ 17 సిరీస్ లైనప్ లో ఐఫోన్ 17, ఐఫోన్ 17ప్రో, మరియు ఐఫోన్ 17 ప్రో మాక్స్ ఉన్నాయన్నారు.




# మహిళలకు ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

## జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లిలో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గతంలో బతుకమ్మలను మురికి నీటిలో వేసేవారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేకంగా మంచినీటితో కోనేరులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు మహిళకు చీరలు పంపిణీ చేసేవాళ్లం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి చీరలు ఇవ్వడం మానేశారని విమర్శించారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఐడిఎల్ చెరువు, బొయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ



పెట్టాలని పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. కోనేరుల్లో మంచి నీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమల మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా రామ్ చరణ్




**బంజారాహిల్స్, సెప్టెంబర్19(ప్రజాజ్యోతి) :** భారత్ లో తొలిసారి జరుగబోతున్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)కు గ్లోబ్ ఐకాన్ రామ్చరణ్ను బ్రాండ్ అంబాసిడర్గా నియమిస్తున్నట్లు జాతీయ ఆర్చరీ అసోసియేషన్(ఏఏఐ) అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూఢిల్లీలోని యుమున స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా అక్టోబర్ 2 నుండి 2వ తేదీ వరకు అరంగేట్రం ఏపీఎల్ జరుగనుందన్నారు. ఫ్రాంచైజీ ఆధారిత లీగ్ గా జరుగబోతున్న టోర్నీలో ఆతిథ్య భారత్ లోని పురుష, మహిళా కాంపౌండ్, రికర్వ్ ఆర్చర్లతో పాటు వివిధ దేశాల ఆర్చర్లను ఒక చోటుకు చేర్చనుంది. దేశీయ ఆర్చరీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు భారత ఒలింపిక్ మూమెంట్ను మరింత ముందుకు తీసుకుపోయే ఉద్దేశంతో లీగ్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. లీగ్ లో మొత్తం ఆరు ఫ్రాంచైజీల్లో 36 మంది భారత టాప్ ఆర్చర్లతో సహా 12 మంది అంతర్జాతీయ ఆర్చర్లు పోటీపడనున్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ లో కలిసి కొనసాగడం గర్వంగా ఉంది. భారత ఆర్చర్లకు అంతర్జాతీయ వేదిక కావడమే కాదు గ్లోబల్ స్పాట్లైట్ లో మెరిసే అవకాశం కల్పిస్తుంది. భవిష్యత్ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. జాతీయ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ మాట్లాడుతూ దేశంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆర్చర్లకు ప్రతిభ నిరూపించుకునేందుకు ఏపీఎల్ వేదికగా ఉపయోగపడనుంది. ఏపీఎల్ ద్వారా వారి భవిష్యత్ లక్ష్యాలను ఆవిష్కరించేందుకు అవకాశం లభిస్తుందన్న గట్టి నమ్మకం మాకుందన్నారు. రామ్చరణ్ బ్రాండ్అంబాసీడర్గా దేశంలోని మరింత మంది యువత ఆర్చరీ పట్ల ఆకర్షితమయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

## నాగారం పురపాలక సంఘం పరిధిలో వర్షపు దాటికి

# కొట్టుకుపోయిన ఇంటి ప్రహరీ గోడ

### వర్షపు నీటితో రోడ్లు జలమయం

### అనారోగ్యులకు వైద్య సాయంరహదారుల తాత్కాలిక మూసివేత.



**కీసర , సెప్టెంబర్ 19:(ప్రజాజ్యోతి)** నాగారం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పలు కాలనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వరద ఉధృతి వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

**ఇంటి ప్రహరిగోడ కూలిన ఘటన:**

విజయపురి కాలనీలో నాళా ఒడ్డున ఉన్న ఓ ఇంటి ప్రహరిగోడ మరియు పునాదులు వరద నీటి తీవ్రతకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంటి నిర్మాణం క్షణాల్లో కూలిపోయే పరిస్థితి ఏర్పడటంతో, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి, ఆ కుటుంబాన్ని వారి సామగ్రితో పాటు సురక్షిత ప్రాంతానికి తరలించారు. అరవింద్ నగర్లో అనారోగ్యంతో **బాధపడుతున్న వ్యక్తికి వైద్యం:**

అరవింద్ నగర్ కాలనీలో వరదనీరు రోడ్డుపైకి పొంగి ప్రవహించడంతో, అక్కడ నివసిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే స్పందించి, ఆటో రిక్షా ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు. రోడ్డు మూసివేత:రాంపల్లి %–%చర్లపల్లి మార్గంలో గల ప్రధాన నాళా మీదుగా నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ప్రమాదాలను నివారించేందుకు మున్సిపల్ అధికారులు ఆ రహదారిని తాత్కాలికంగా మూసి వేశారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు. నివాస కేంద్రం పేరులొకేషన్ ఇన్చార్జ్ పేరు 1అరవింద్ నగర్ కమ్యూనిటీ హాల్. అనిల్ కుమార్ (వార్డ్ ఆఫీసర్)2 రాచా రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్మ హేష్ ఠాకూర్ (బిల్ కలెక్టర్ )3 గొడుమకుంట వార్డ్ ఆఫీస్ మ హేష్ ప్రసాద్ (బిల ట్ కలెక్టర్ )4 బొగరం వార్డ్ ఆఫీస్ పి. రవీంద్రనాథ్ (బిల్ కలెక్టర్ )5కరీంగూడా వార్డ్ ఆఫీస్ %. ధర్మారెడ్డి %6 రాంపల్లి దయారా వార్డ్ ఆఫీస్ %దీ%. ధర్మారెడ్డి 7ఎస్సీ కమ్యూనిటీ హాల్ రాజ్ కుమార్ (బిల్ కలెక్టర్ ), రమేష్ (బిల్ కలెక్టర్ )ప్రజలకు మున్సిపల్ అధికారుల విజ్ఞప్తి:వర్షం ప్రభావితుల కోసం ఏర్పాటు చేసిన అత్యవసర నివాస కేంద్రాల్లో బాధితులకు తక్షణ అవసరాలపై పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతానికి భోజన సదుపాయాలు, శుద్ధమైన మంచి నీరు,ఇతర ప్రాథమిక అవసరాలను అక్కడే అందించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.ప్రతీ కేంద్రంలో వాలంటీర్లు, వార్డ్ సిబ్బంది నియమితులయ్యారు. వర్ష ప్రభావితులు అవసరమైన సాయం కోసం నివాస కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

## వెసులుబాటు కల్పిస్తూ ఈ నెల 26 వరకు గడువు పొడిగింపు

## విశ్వవిద్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ధర్మానాయక్ వెల్లడి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** చదువుకుంటూ ఉద్యోగం చేస్తూ లేదా ఇతరాత్ర పనులకు ఆటంకం లేకుండా సాంప్రదాయ కోర్సులతో సహా ఎన్నో వినూత్న కోర్సులకు రూపకల్పన చేయడం జరిగిందని విశ్వవిద్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ధర్మానాయక్ తెలిపారు. ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దివ్యాంగులు ఆదివాసీలు ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి ఫీజు రుసుము చెల్లించే అవసరం లేకుండా ఉన్నత విద్య అవకాశాలను కల్పించారని ఆయన గుర్తు చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 26 వరకు గడువును పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. భువనగిరి పట్టణం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాలలోని అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ బి. ధర్మ నాయక్ అన్నారు. విశ్వవిద్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ధర్మానాయక్ తెలిపారు. చదువుతూ ఉద్యోగం చేసుకునే వారికి సాంప్రదాయ కోర్సులతో సహా ఎన్నో వినూత్న కోర్సులకు రూపకల్పన చేశారని వారు తెలియజేశారు. అనంతరం కళాశాల కోఆర్డినేటర్ డా. రమేష్ గంజి మాట్లాడుతూ కేంద్రంలో బీఏ,బీకాం,బీఎస్సీ కోర్సులు కొనసాగుతున్నాయని, సైన్స్ విద్యార్థుల కొరకు ప్రాక్టికల్స్ మన భువనగిరి పట్టణ కేంద్రంలోనే కొనసాగించేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్మిషన్ల గడువు పొడిగించినందువలన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నామమాత్రపు ఫీజుతో విలువైన స్టడీ మెటీరియల్ పొందవచ్చునని ఆయన తెలిపారు. అడ్మిషన్ల సమాచారం కోసం జాక్టో బొజ్జ బాలయ్య ను(9000590545) ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కౌన్సిలర్లు పన్నాల. బాల్ రెడ్డి, కనక. బాలరాజు,డా.ఎన్ సత్యనారాయణ,బి.పాండురంగం,ఎన్.సుధా, ఎండి. అసిఫ్ అలీ, శ్రీపాద శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోని ఇనోర్బిట్ మాల్‌లోని కొత్తగా రినోవేట్ చేయబడిన స్టోర్‌లో కొత్త దసరా

**- కలక్షన్‌తో లైఫ్‌స్టైల్ పండుగ మెరుపులు తెస్తుంది**

**- ఉత్సాహభరితమైన కలెక్షన్లు, ఆధునిక డిజైన్, ఉన్నతమైన అనుభవంతో పండుగ షాపింగ్‌ను పునర్నిర్వచించడం**




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో అత్యంత ఇష్టమైన ఫ్యాషన్ ప్రపంచానికి పేరొందిన వాటిలో ఒకటైన లైఫ్‌స్టైల్, హైదరాబాద్‌లోని ఇనోర్బిట్ మాల్‌లో కొత్తగా పునరుద్ధరించబడిన తన స్టోర్‌ను ఆవిష్కరించింది, ఇది 43,700 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఉన్నతమైన రిటైల్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ స్టోర్‌లో రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ ఐడెంటిటీ, మోడ్రన్ లేఅవుట్స్, క్యూరేటెడ్ ఫ్యాషన్ ఎడిట్స్ ఉన్నాయి, పండుగ సీజన్లో కొత్త షాపింగ్ అనుభవాన్ని సృష్టిస్తాయి.కొత్త ఫీచర్లలో, తాజా లైఫ్‌స్టైల్ లోగో, రీడిజైన్ చేయబడిన లేఅవుట్లు మరియు 300 కంటే ఎక్కువ జాతీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్లను కలిగి ఉన్న రిఫ్రెష్ చేయబడిన కేటగిరీ ప్రెజెంటేషన్ ఉన్నాయి. ఫ్యాషన్ ఇప్పుడు సెంటర్లో ఉంచబడింది, నావిగేషన్‌ను సులభతరం చేయడంతో పాటు మరింత ఆకర్షణీయంగా చేస్తుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నటి పూజా హెగ్డే దుస్తులు, జోళ్లు, హ్యాండ్ బ్యాగులు మొదలైన అన్ని విభాగాలలో లైఫ్‌స్టైల్ యొక్క ప్రత్యేకమైన దసరా కలెక్షన్‌ను ఆవిష్కరించారు. ఈ పండుగ సీజన్లో ఆధునిక జాతి దుస్తులను అందించే లైఫ్‌స్టైల్ ద్వారా మెలాంజ్ మరియు యువత ఫ్యూజన్ స్టైల్సును జీవం పోసే కలర్ మీ ఉన్నాయి. ఈ ప్రత్యేకమైన పండుగ ఎత్నిక్ కలక్షన్ భారతదేశపు గొప్ప రంగుల పాలెట్‌ను స్పైసీ రస్ట్, రాయల్ పర్పుల్ మరియు డీప్ మోచా వంటి సిగ్నేచర్ సీజనల్ షేడ్స్‌తో జరుపుకుంటుంది. జర్దోసి-ప్రేరేపిత ఎంబ్రాయిడరీ, క్లిష్టమైన డోరి పని,పురాతన బంగారు సీక్విన్స్,పూసలతో జాగ్రత్తగా అన్నింటినీ రూపొందించారు. కుర్తాలు, ఎథ్నిక్ సెట, కోర్డ్ సెట్స్, మరియు డ్రెస్సులతో సహా పండుగ రేంజిలో ప్రతిబింబించే లైఫ్‌స్టైల్ సౌందర్యాత్మక దిశలో దుకాణదారులు గణనీయమైన మార్పును ఆస్వాదిస్తారు.ప్రభుత్వం దుస్తులపై జి ఎస్ టి తగ్గింపు (12% నుండి 5%కి), ఈ పండుగ సీజనులో కస్టమర్లకు ఎక్కువ విలువను అందించడంతో, లైఫ్‌స్టైల్ దుస్తులు మరియు ఉపకరణాల ధరలను కూడా తగ్గించింది.దేవ్ అయ్యర్, సీఈవో %ఒ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, లైఫ్‌స్టైల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఇలా అన్నారు. హైదరాబాద్‌లోని ఇనోర్బిట్ మాల్‌లో కొత్తగా పునరుద్ధరించబడిన మా స్టోర్‌లో లైఫ్‌స్టైల్ యొక్క కొత్త దసరా కలెక్షన్ ప్రదర్శించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ కలెక్షన్ సాంప్రదాయ శోభను ఈ కాలపు స్టైల్తో కలిసిపోయేలా చేసి, నేటి ఫ్యాషన్ పట్ల స్పృహ ఉన్న దుకాణదారులను ఆకర్షించడానికి రూపొందించబడింది. ఈ స్టోర్ లైఫ్‌స్టైల్ యొక్క కొత్త గుర్తింపును సూచిస్తుంది, ఇక్కడ డిజైన్, అనుభవం కలగలిసి ఒక శక్తివంతమైన రిటైల్ గమ్యస్థానాన్ని సృష్టిస్తాయి. కస్టమర్లు క్యూరేటెడ్ ప్రోడక్ట్ కేటగిరీలు, మెరుగైన లేఅవుట్స్, షాపింగును సజావుగా స్ఫూర్తిదాయకంగా మార్చే ఉత్సాహభరితమైన వాతావరణం కోసం ఎదురు చూడవచ్చు. ఇనోర్బిట్ మాల్ స్టోర్, ట్రెండ్-ఫస్ట్ లేఅవుట్లు, సహజమైన నావిగేషన్ మరియు పండుగ ఫ్యాషన్‌ను ముందు,మధ్యలో ఉంచే డిస్ప్లేలతో ఈ కలెక్షన్ కోసం సరైన సెట్టింగును అందిస్తుంది. దసరా వేడుకలను మరింత స్టైలిష్‌గా,చిరస్మరణీయంగా మార్చడానికి రూపొందించబడిన దుస్తులు, జోళ్లు, హ్యాండ్ బ్యాగులు మరియు అందం అంతటా క్యూరేటెడ్ లుక్స్‌ను వినియోగదారులు అన్వేషించవచ్చు.

# హైదరాబాద్‌కు గోదావరి నీటి సరఫరాకు సహాయం

## -రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ 2,085 కోట్ల కాంట్రాక్టును పొందింది.

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ స్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కంపెనీలలో ఒకటైన రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నుండి ?2,085 కోట్ల విలువైన మైలురాయి రాయితీ ఒప్పందాన్ని పొందింది. ఈ ఒప్పందం గోదావరి తాగునీటి సరఫరా పథకం – ఫేజ్ %×× ఒ% ఫేజ్ %×××% కు సంబంధించినది, ఇందులో మూసీ నది పునరుజ్జీవనానికి సహాయపడటానికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీటితో నింపడం కూడా ఉంటుంది. ఈ ప్రాజెక్టును రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ అయిన మల్లన్నసాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ ద్వారా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద అమలు చేస్తారు. ఒప్పందంలో భాగంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెండేళ్లలోపు నిర్మాణాన్ని చేపడుతుంది, ఆ తర్వాత పూర్తయిన తర్వాత 10 సంవత్సరాల పాటు మ్యానింగ్, ఆపరేషన్ మరియు నిర్వహణను చేపడుతుంది. ఈ అభివృద్ధిపై వ్యాఖ్యానిస్తూ,రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాంచర్ల రత్నాకర నాగరాజా ఇలా అన్నారు: పెరుగుతున్న తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా స్థిరమైన నీటి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిబద్ధతను ఈ ప్రాజెక్ట్ బలోపేతం చేస్తుంది. దీర్ఘకాలిక స్థితిస్థాపకత, స్థిరత్వాన్ని సాధించడంలో హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి తో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణం. భారతదేశం అంతటా పెద్ద ఎత్తున నీరు మరియు పర్యావరణ ప్రాజెక్టులను అమలు చేయడంలో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క బలమైన నైపుణ్యాన్ని ఇది హైలైట్ చేస్తుంది, అదే సమయంలో పట్టణ పరివర్తన కోసం స్థిరమైన మౌలిక సదుపాయాల పరిష్కారాలను అందించాలనే దాని దృష్టిని ముందుకు తీసుకువెళుతుంది.

# హైదర్ నగర్ డివిజన్ ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్లో హెచ్ఎంటి హిల్స్ లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, , పెద్ద భాస్కర్,వాళ హరీష్ రావు,రోజా,గోపరాజు శ్రీనివాస్,రాంబాబు రాజు,శివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు లక్కీడ్రా ద్వారా 30 డైమండ్ రింగ్స్ గెలిచే అవకాశం



**సోమాజిగూడ,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి) :** దక్షిణ భారతదేశంలో అత్యంత నమ్మకమైన కుటుంబ బ్రాండ్‌గా పేరుపొందిన అనుటెక్స్, సిల్క్ చీరలు, మహిళల, పురుషుల మరియు పిల్లల ఫ్యాషన్‌కి ప్రసిద్ధి చెందింది. తన 7వ వార్షికోత్సవం మరియు దసరా వేడుకలు ప్రారంభిస్తూ కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లు మరియు రివార్డులను ప్రకటించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. అనుటెక్స్ వేడుకలను ఆఫర్ లాంచ్ ఈవెంట్‌తో ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతి రోజు లక్కీడ్రా ద్వారా 30 డైమండ్ రింగ్స్ గెలిచే అవకాశం, 1499 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి స్పాట్ గిఫ్ట్, ఇంకా ఎన్నో బహుమతులు మరియు అద్భుత ఆఫర్లు ఉన్నాయన్నారు. ఈ దసరా మరియు వార్షికోత్సవ వేడుకలు పండుగ సేకరణలు, ప్రత్యేక ఆఫర్లు మరియు అపూర్వమైన షాపింగ్ అనుభవంతో కస్టమర్లకు మరపురాని ఆనందాన్ని అందించనున్నాయన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**-పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**



**చేవెళ్ల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్లాపూర్ వార్డులో ఎంపీ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని బిజెపి నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత నా... గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతున్నారు.మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామంలో సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి,కుంచం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, ఆంజనేయులు గౌడ్, జై శంకర్, వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, దినేష్ రెడ్డి, జయసింహారెడ్డి, కరుణాకర్ గౌడ్, అభిలాష్ రెడ్డి, యాదిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనుటెక్స్ ఏడవ వార్షికోత్సవం

### నాణ్యతకు చిరునామా అనుటెక్స్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ కొత్తపేటలో అనుటెక్స్ ఏడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా సినీ నటి నిధి అగర్వాల్ హాజరై ప్రేక్షకులకు ఆకర్షణగా, నిలిచింది అలాగే జబర్దస్త్ టీం ప్రేక్షకులను ఎంతో ఆనందం పే చేశారు ఈ సందర్భంగా అనుటెక్స్ యాజమాన్యం మాట్లాడుతూ దసరా దీపావళి పండుగ సందర్భంగా ఎన్నో ఆఫర్లతో కొత్త కొత్త డిజైన్లతో మీ ముందుకు వచ్చిందని తెలియజేశారు అను టెక్స్ లో షాపింగ్ చేయండి నా న్యమైన దుస్తువులను ధరించండి అని అన్నారు

## ఎర్రగడ్డ డివిజన్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



**ఎర్రగడ్డ, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ ప్రాంతంలోని కల్పతరు భరత్ నగర్ ఎక్స్ రోడ్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో 49.5 లక్షల వ్యయంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించడం జరిగిందని రహమత్ నగర్ కార్పొరేటర్ పేర్కొన్నారు. . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మునిపెన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- పల్లవి కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్
- ఉల్లాసంగా పల్లవి కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**చేవెళ్ల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని పల్లవి కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్అన్నారు. చెవుల మున్సిపల్ పరిధిలోని పల్లవి కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పూలతో బతుకమ్మ లు పేర్చి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... పూలను పూజించే సంప్రదాయమైన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక అన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సందర్శన :ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్. బి. నగర్ పరిధిలోని వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామంలో నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి వైద్యం కోసం ప్రతిరోజు దాదాపు 1300 నుంచి 1500 మంది రావడం జరుగుతుంది అని అన్నారు. లోపల ఓ. పీ. దగ్గర పెద్దఎత్తున ప్రజలు లైన్లో నిల్చుండడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి హాస్పిటల్ సరిపోవడం లేదని అన్నారు. దానిలో భాగంగా అట్టి హాస్పిటల్ లోపల ఉన్న ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం హాస్పిటల్ పరిసరాల్లో వాటికోసం నూతన నిర్మాణం కోసం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. అతి త్వరలోనే ఇట్టి పనులు పూర్తి కావడం జరుగుతుంది అని అన్నారు. అట్టి పనులు పూర్తి అయితే ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం అందులోకి తరలించడం జరుగుతుంది అని అన్నారు. దాంతో కొంతమేర ప్రజల తాకిడి తగ్గుతుంది అని అన్నారు. అలాగే గత కరోన సమయంలో ఇట్టి హాస్పిటల్ నందు అప్పట్లో రెండు షేడ్స్ కూడా నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్, ఎల్. బి. నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, ముద్దగోని సుమన్ గౌడ్, శ్రీనాద్, సూపరిడెంట్లు కృష్ణ, నాగేందర్, ఆర్. ఎం. ఓ. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సుధీర్ రెడ్డి వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇట్టి హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామంలో నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి వైద్యం కోసం ప్రతిరోజు దాదాపు 1300 నుంచి 1500 మంది రావడం జరుగుతుంది అని అన్నారు. లోపల ఓ. పీ. దగ్గర పెద్దఎత్తున ప్రజలు లైన్లో నిల్చుండడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి హాస్పిటల్



సరిపోవడం లేదని అన్నారు. దానిలో భాగంగా అట్టి హాస్పిటల్ లోపల ఉన్న ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం హాస్పిటల్ పరిసరాల్లో వాటికోసం నూతన నిర్మాణం కోసం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. అతి త్వరలోనే ఇట్టి పనులు పూర్తి కావడం జరుగుతుంది అని అన్నారు. అట్టి పనులు పూర్తి అయితే ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం అందులోకి తరలించడం జరుగుతుంది అని అన్నారు. దాంతో కొంతమేర ప్రజల తాకిడి తగ్గుతుంది అని అన్నారు. అలాగే గత కరోన సమయంలో ఇట్టి హాస్పిటల్ నందు అప్పట్లో రెండు షేడ్స్ కూడా నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్, ఎల్. బి. నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, ముద్దగోని సుమన్ గౌడ్, శ్రీనాద్, సూపరిడెంట్లు కృష్ణ, నాగేందర్, ఆం ా. ఎం. ఓ. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పారిశుధ్యానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలి

### జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, ఎంపీడీవో రాధారాణి
### స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సీఈఓ
### స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన, సామూహిక ప్రతిజ్ఞ



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ 2025 లో బాగంగా మండల పరిధిలోని కొనసాగుతున్న స్వచ్ఛత పారిశుధ్య కార్యక్రమాలను జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి ఎంపీడీవో రాధారాణితో కలసి పరిశీలించారు. యాచారం జెడ్పీ హైస్కూల్లో స్వచ్ఛత పారిశుధ్యంపై విద్యార్థులకు కల్పించిన అవగాహన కార్యక్రమంలో సీఈవో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత ఆవశ్యకమని విరివిగా మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

అనంతరం విద్యార్థులచే సామూహికంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. మొక్కల పెంపకం, శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ ఇతర కార్యక్రమాల ద్వారా నిర్దేశించుకున్న స్వచ్ఛత లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు. చౌదర్పల్లిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా హార్టికల్చర్ మొక్కల పెంపకాన్ని పరిశీలించి మొక్కల పెంపకం తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో తో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో రికార్డుల్ని పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా వంద పరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని సేవ పక్షం స్వచ్ఛభారత్

### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో సేవ పక్షం స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పర్వ కార్యక్రమాల భాగంగా భారతీయ జనతా పార్టీ మన్సూరాబాద్ ఓ బి సి మోర్చా మరయు డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి గారి విజన్‌కు స్ఫూర్తిగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ప్రతి పౌరుడి బాధ్యత. పరిశుభ్రమైన పరిసరాలు ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బిజెపి ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలతో ముందుండి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఓ బి సి మోర్చా డివిజన్ అధ్యక్షులు పందుల ప్రవీణ్ కుమార్ గౌడ్, లింగాచారి, అమరేష్ ముదిరాజ్, ఏంజాల జగన్, శ్రీధర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర నూకల పద్మా రెడ్డి, పద్మా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, సాయిరాం గౌడ్, జయ తేజ చౌదరి, వెంకటరమణ గౌడ్, కవితా రెడ్డి, అనిత రెడ్డి,



విజయ్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు పెద్దపీట

-మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణతోపాటు వారి వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు
- దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం లో గల మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశువికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి శ్రీ చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ఐటి కంపెనీల సిఎస్ఆర్ నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. అలాగే, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణానికి అప్పగిస్తాం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. లైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ట్రైనింగ్ సెంటర్‌లో గృహిణుల కోసం కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు వంటి పలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల ఆత్మ విశ్వాస%శీ% పెంపోందించేలా మోటారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టడం ఒక శుభపరిణామం అని, మహిళ సాధికారికతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మహిళలు ఆర్థిక స్వాలంబన పొందలని, ఆర్థిక ,సామాజికంగా ముందుండలని, తమ స్వంత కాళ్ల పై నిలబడి పది మందికి ఉపయోగపడేల మహిళలు అన్ని రంగాలలో ముందుండలని పిఎసి చైర్మన్ గాంధీ ఆకాంక్షించారు. ఎం ఓ డబ్లు ఓ సంస్థ ఆధ్వర్యంలో టు వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం. చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుంది. కుటుంబాభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలి" అన్నారు. కూకట్పల్లి మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, మహిళలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఆమె, టు వీలర్, త్రీ వీలర్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పూర్తయ్యాక వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణ సౌకర్యాలు అందిస్తున్నందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



## బి. సి. విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కడారి శివ కుమార్ యాదవ్ నియామకం

- హర్షం వ్యక్తం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కళాశాల విద్యార్థులు
- ప్రభుత్వం కి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే విద్య శాఖ మంత్రి ని నియమించాలి
- బి.సి. విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ కడారి శివ కుమార్ యాదవ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. సి. విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కడారి శివ కుమార్ యాదవ్ ను నియమిస్తూ జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రం అందచేశారు ఈ సందర్భంగా కడారి శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత నాలుగు దశబ్దాలుగా బి.సి.ల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆర్. కృషన్న నాయకత్వం లో పని చేస్తునందుకు నాకు ఎంతో సంతోషం గా, ఎంతో బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు అదే విదంగా కృషన్న పోరాట స్ఫూర్తి ని పటిమను పునికి పుచ్చుకొని రాబోవు రోజుల్లో కృషన్న ఎ పిలుపు ఇచ్చిన కంకణం బద్దుడనై అహర్నిశలు బి. సి జాతి కోసం, హక్కుల కోసం కొట్లాడటానికి సిద్ధంగా ఉంటాను అన్నారు నేడు ప్రజా ప్రభుత్వం అని బీరలు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ కి ప్రజల పై ఒక్కింత చిత్తశుద్ధి ఉంటే తక్షణమే విద్య శాఖ మంత్రిని నియమించి విద్య వ్యవస్థలో జరుగుతున్న అక్రమ దోపిడీ ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు నా ఈ నియామకం కి సహకరించిన నా సహచరులకి బి. సి సంఘం నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, తెలంగాణ బి.సి ఐక్య వేదిక ప్రెసిడెంట్ అనంతయ్య, సంక్షేమ సంఘం కార్యదర్శి నరేష్ గౌడ్, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి...

### అధికారులతో ఎమ్మెల్యే సమీక్షసమావేశం...

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** ఈనెల 10న నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై వచ్చిన పలు వినతిపత్రాల విషయమై ఎమ్మెల్యే శ్రీగణేష్ సంబందిత విద్యుత్ శాఖ అధికారులతో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సమావేశం అయ్యారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రాష్ట్ర ప్రభుత్వ, కంటోన్మెంట్ బోర్డుకు చెందిన అన్ని విభాగాల అధికారులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. వచ్చిన వినతి పత్రాల పరిష్కారం ఎంతవరకు వచ్చిందో తెలుసుకునే ఉద్దేశంతో ఎమ్మెల్యే చేపట్టిన సమీక్షా సమావేశంలో భాగంగా స్థానిక విద్యుత్ శాఖకు నియోజకవర్గ ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలపై పికెట్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పరిశీలించి ప్రజల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గోపయ్య, డివిజనల్ ఇంజనీర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఋణమాఫీ కోసం రైతుల 11 వ రోజు బిక్షాటన



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** రైతులకు ఋణ మాపి చేయాలని గత పది రోజుల నుండి ఘట్ కేసర్ లో రైతులు రిలే నిరాహార దీక్ష చేపడుతున్న అది కా రులకు కనీస స్పందన రావడం లేదు, రోడ్డు పై నిరసనలు, రిలే నిరాహార దీక్ష, బిక్షాటన, చెవిలో పువ్వు, ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేపడుతున్నారు, శుక్రవారం సాధన కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బిక్షాటన ప్రారంభించి, రిలే నిరాహార దీక్ష చేపట్టారు, సింగారం కు చెందిన లక్ష్మారెడ్డి, బండారు శ్రీను, సింగరెడ్డి సాయరెడ్డి, కృష్ణ గౌడ్, మధు సూదన్ రెడ్డి, కమలాకర్, మహేశ్వర్ గౌడ్ బోడిగే శ్రీను, ఐలయ్య యాదవ్, బిక్షపతి గౌడ్ రామ్ చెందర్ రమేష్, సాయరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితర రైతులు పాల్గొని నినాదాలు చేశారు, జై జవాన్ జై కిసాన్, రైతు లేనిదే రాజ్యం లేదు, భోజ్యం లేదు, పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే, అంటూ నినాదాలు చేశారు,

## గ్రామపంచాయితీల ముట్టడిని విజయవంతం చేయండి

### - విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పింఛన్ల పెంపు, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జంగయ్య శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు రూ. 6వేలు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు రూ. 4 వేలు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడుస్తున్నా పింఛన్ల పెంపుపై ఏ స్పష్టత ఇవ్వకపోగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ పించను దారుల పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని అన్నారు. పింఛన్ల పెంపు కోసం కొత్త పెన్షన్ల మంజూరు కోసం అనేక రీతుల్లో నిరసనలు వ్యక్తం చేస్తుంటే ప్రభుత్వంలో చలనం కొరవడిందన్నారు. వందలాదిమంది పింఛనుదారులతో నేడు గ్రామపంచాయతీలను ముట్టడించాలని పిలుపునిచ్చారు.

## .శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంత సంతోషంగా ఉండాలి- నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంత సంతోషంగా ఉండాలని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నిగోల్కొండ సహకార సంఘం చైర్మన్ బొమ్మ దౌణాకార్ గౌడ్, నాయకులు బూర్గు లక్ష్మ రేడ్డి, అనేగౌని శ్రీధర్ గౌడ్, కామోనిబాయి వెంకటేష్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం తెల్లవారుజామున తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. స్వామి వారి ఆశీస్సుల తో శంషాబాద్ మండల ప్రజలందరు సుఖ సంతోషల తో ఆయురారోగ్యాలతో ఉండాలి అని స్వామి వారిని మొక్కుకునట్లు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# తిరుమలగిరి ట్రాఫిక్ సిఐగా సర్దార్ నాయక్...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ గా సర్దార్ నాయక్ నియామక మయ్యారు .బోయినపల్లి డిఐగా పనిచేసిన ఆయనను ప్రభుత్వం తిరుమలగిరి సిఐ గా నియమించింది. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి,ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటు సమాజంలో సజావుగా ట్రాఫిక్,భద్రతను నిర్ధారించడంలో ఆయన నిబద్ధతకు తాము తోడ్పాటు అందిస్తావ ని పేర్కొన్నారు.కాగా ఇక్కడ పనిచేసిన సిఐ మధుబాబు చిల్కలగూడ పోలీస్ స్టేషన్ డిఐగా బదిలీపై వెళ్లారు

# సహారా స్టేట్స్ గేటెడ్ కమ్యూనిటీలోనూ భద్రత ప్రశ్నార్థకం

**వృద్ధ మహిళ మెడలోంచి బంగారం చోరీ బాధాకరం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**
మన్సూరాబాద్ డివిజన్ సహారా స్టేట్స్ బహార్ 3/7 లో శుక్రవారం ఉదయం సుమారు 6:30 గంటలకు చోటుచేసుకున్న చోరీ ఘటన స్థానిక ప్రజల్లో భయాందోళన కలిగిస్తుందని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 73 ఏళ్ల రమాసుందరి ఉదయం సమయంలో పూజకు సిద్ధమవుతుండగా గేటెడ్ కమ్యూనిటీలోకి చొరబడిన గుర్తుతెలియని మహిళా దొంగ మిరపపొడి కళ్లలో చల్లి అడ్డుకోవడానికి ప్రయత్నించిన బాధితురాలిని కొరికి మెడలో వున్న 3తులాల బంగారు ఆభరణాన్ని లాక్కొని పరారైన సంఘటన నిజంగా దురదృష్టకరమని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ ఈ ఘటన తెలుసుకొని బాధితురాలు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో వివిధ కాలనీలలో ఎవరైనా కొత్తగా ఇంట్లోకి పనికి పెట్టుకుంటే వారి పూర్తి అడ్రస్ వివరాలు తెలుసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లినప్పుడు ఇలాంటి దొంగతనాల సంఘటనలు జరగకుండా పరిసర వ్యక్తులను గమనిస్తూ బంగారం కనిపించకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఇట్టి సహారా స్టేట్స్ లోని సంఘటన పై పోలీసు శాఖ వారు సమగ్ర విచారణ చేపట్టి త్వరగా ఈ యొక్క కేసును చేదించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహారా స్టేట్స్ స్థానిక నివాసులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేందర్ %డ% కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాల వల్లే అధిక దిగుబడులు

**- వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త వాణిశ్రీ**

**- కేఎన్ఎమ్ 1638 విత్తన పంటల పరిశీలన**




**యాచారం, సెప్టె ంబర్ 19 (ప్రజాజ్యోతి)**: ఈ ఏడాది జయశంకర్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా గుణగల్, యాచారం, మొగుళ్ళవంపు, నానక్ నగర్ లో వరి కేఎన్ఎమ్ 1638 ఫౌండేషన్ విత్తన పంటలను రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త వాణిశ్రీ సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పొట్ట దశలో ఉన్న వరి పంటలో యూరియా అసలు వాడకూడదనీ తాలు గింజలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఏఓ రవినాథ్, ఏఈఓలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి:

**-శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ బహుకరించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల నిస్వార్ధ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ. ఆర్. టీ. యూ టీ. ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి. ఆర్. టి. యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ. ఈ. టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో అడ్వాన్స్డ్ గ్రోహెయిర్ గ్లోస్కిన్ క్లినిక్ వార్షికోత్సవం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** జుట్టు పెరుగుదల, చర్మ పునరుజ్జీవనంలో అగ్రగామిగా ఉన్న అడ్వాన్స్డ్ గ్రోహెయిర్ %డ% గ్లోస్కిన్ క్లినిక్ తన కొంపల్లి బ్రాంచ్ ఒకటో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. నమ్మకం, మార్పు, అభివృద్ధి కలగలిపిన ఒక సంవత్సరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్వాన్స్డ్ గ్రోహెయిర్ %డ% గ్లోస్కిన్ క్లినిక్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జే మాట్లాడుతూ ఈ క్లినిక్ మొదటి వార్షికోత్సవం అనేది కేవలం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఆనందం మాత్రమే కాదని, మా తలుపు తట్టిన ప్రతి కస్టమర్ చిరునవ్వులు, విశ్వాసం, ఆత్మవిశ్వాసాన్ని జరుపుకునే వేడుక కూడా అన్నారు. మా కస్టమర్లు, ఫ్రాంచైజీ భాగస్వాములు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకం మాకు ఎంతో శక్తిని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఫ్రాంచైజీ భాగస్వాములు హరిన్యా గౌని, శ్రీధర్ పురుషోత్తం మాట్లాడుతూ కేవలం ఒక ఏడాదిలో ఎంతో మంది జీవితాలను స్పృశించగలిగామన్నారు. ఇది ఎంతో సంతృప్తికరమైన ప్రయాణం అన్నారు. ఈ ప్రాంతం ప్రజలు మాపై ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ సేవలతో ముందుకు సాగాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఒక సంవత్సరం కాలంలో ఈ క్లినిక్ ఆధునిక యూఎస్ ఎఫ్ డీ ఏ ఆమోదం పొందిన జుట్టు, చర్మ చికిత్సలు కోరుకున్న అనేక మంది రోగులను స్వాగతించిందన్నారు. పెర్క్యుటేనియస్ ఎఫ్ యూ ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్స్, స్టెమ్ %శ% 27 ప్రో (పీఆర్పీ ప్రోం), రీజెన్ ప్రో 9 చికిత్సల నుంచి హైడ్రా ఫేషియల్, క్యూ-స్విచ్డ్ లేజర్, బోటాక్స్, ఫిల్లర్లు, మెరిసే యవ్వన చర్మం కోసం ఫుల్ బాడీ లేజర్ చికిత్సల వరకు కలవన్నారు. సమగ్ర సౌందర్య సేవల కోసం ఈ క్లినిక్ విశ్వసనీయ కేంద్రంగా నిలిచిందని చెప్పారు. రోగుల నుంచి వచ్చిన స్పందన అద్భుతంగా ఉందన్నారు. రూపంలోనే కాకుండా, ఆత్మవిశ్వాసంలో కూడా స్పష్టమైన మార్పులు కనిపించాయని చెప్పారు. ఈ మైలురాయి క్లినిక్ శాస్త్రీయ విధానాలు, భద్రత, వ్యక్తిగత శ్రద్ధ పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు.

# నగరంలో 3వ ఎహెచ్ పిఐ లీడర్‌షిప్ సమ్మిట్ ప్రారంభం

**-హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం, స్థిరమైన ఆరోగ్య సంరక్షణపై దృష్టి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం అనే అంశం పై జాతీయ స్థాయిలో జరిగే రెండు రోజుల 3వ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ శుక్రవారం నగరంలోని ఓ హొటల్ లో ఘనంగా ప్రారంభమైంది. అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా పాట్రన్ డా. అలెగ్జాండర్ థామస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ప్రొఫెసర్ రంగారెడ్డి ల అధ్యక్షతన ఈ సమ్మిట్‌లో ఆరోగ్య రంగం, విధానాలు, పరిశ్రమలకు చెందిన ప్రముఖులు పాల్గొని, ప్రజలకే ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వం, ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణకు కావలసిన వ్యూహాలు గురించి చర్చించారు. ప్రజలే ముందుగా ఉండే నాయకత్వం ఎంత ముఖ్యమో వివరించారు. కిమ్స్ హెల్త్ హాస్పిటల్స్ ఛైర్మన్, క్లినికల్ అడ్వైజర్ ఆఫ్ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్, ఎహెచ్ పిఐ జాతీయ అధ్యక్షుడు డా. ఎం. ఐ. సహదుల్లా, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ ఎండీ వరుణ్ ఖన్నా, ఫరీదాబాద్ అమృత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డా. సంజీవ్ సింగ్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా. దేవి శెట్టి తోపాటు పలువురు నిపుణులు ఆదాయ చక్రం మెరుగుదల, వినియోగ సమీక్షా సాధనాలు, అందరికీ అందుబాటులో ఉండేలా స్కేలబుల్ హెల్త్‌కేర్ మోడళ్లపై తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమ్మిట్‌లో సాంకేతికత, పాలన, స్థిరత్వం కలగలిపి, రోగుల్ని కేంద్రంగా పెట్టిన నాయకత్వంపై కొత్త ఆలోచనలకు మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# మణికొండను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## మణికొండ మున్సిపాలిటీలోని 6 వార్డులలో 6 కోట్ల 48 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలనజ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** మణికొండను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని6 కోట్ల 48 లక్షల తో మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులలోచిత్రపురి కాలనీ, రాయల్ క్యాస్సిల్, మహాత్మా గాంధీ పార్క్, స్పోర్ట్స్ పార్క్ రోడ్ల అభివృద్ధి గోల్డెన్ టెంపుల్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ వరకు సెంట్రల్ మీడియం నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, పార్కు అభివృద్ధి, వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, నాయకులు రామకృష్ణారెడ్డి, జితేందర్, సిబ్బంది,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మోసానికి పాల్పడిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల అరెస్ట్

## 22లక్షలు కాజేసిన బార్యాభర్తలు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ భూమి పత్రాలను సృష్టించి భారీ మొత్తంలో నగదు కాజేస్తు అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను బోయినపల్లి పోలీసులు అరెస్టు చేశారు. స్కంద శ్రీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ భూమి పత్రాలను సృష్టించి భారీ మొత్తం డబ్బులు వసూలు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్న నార్సింగి కి చెందిన పరుశు రాములు,అతని బార్య మాధవి లను శుక్రవారం బోయినపల్లి పోలీసులు అరెస్టు చేసారు. ఎస్ఐ శివశంకర్ వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎన్నేపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 167,167/1/2 లలోని డిటిసిపి లేఅవుట్ టి ఎల్ పి నం68/2024/హెచ్ కు సంబంధించి నిందితులు నకిలీ భూమి పత్రాలను తయారు చేశారు. జనవరి 2024లో రమ్యణ్ వీణ,సతీష్ అనే బార్యభర్తలు ఆన్‌లైన్‌లో ఆస్తుల కోసం వెతుకుతున్నప్పుడు,నిందితులను సంప్రదించగా సదాశివపేటలో 13లక్షలు విలువైన ప్లాటు,అదేవిధంగా కొల్లూరు వెలిమలలో 9లక్షల50వేల విలువైన ఫ్లాట్ ప్రీ-లాంచ్ ప్రాజెక్ట్ గురించి వివరించారు. కాగా నిందితులు నకిలీ పత్రాలను ఉపయోగించి వారికి ఆ భూములను చూపించారు. నిందితులు వారిని నమ్మించి వారి వద్ద ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు,ఒప్పందం ప్రకారం నిందితులు నిబంధనలు అతిక్రమించినట్లైతే 6నెలల్లోపు నెలకు 2శాతం సాధారణ వడ్డీతో 22లక్షల 50వేల రూపాయలు తిరిగి చెల్లించడానికి అంగీకరించారు. వారి తప్పుడు సమాచారాన్ని నమ్మిన బాధితులు తమ బ్యాంకు ఖాతా నుండి 22లక్షల50వేలు నిందితుడి ఖాతాలకు బదిలీ చేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత సదరు నిందితులు స్పందించడం మానేశారు,బాధితులకు ఎలాంటి ప్లాట్ లు రిజిస్ట్రేషన్ చేయలేదు. బాధితులు నిందితులను ప్రశ్నించగా నిందితులే బాధితులను బెదిరించారని తెలిపారు. బాధితులు తాము మోసపోయామని గ్రహించిన వెంటనే ఫిర్యాదు చేయగా నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా నిందితుల వద్ద నుండి కియా కారు కూడా స్వాదీనపరచుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

**భూములు కొనేటప్పుడు పూర్తి పత్రాలు పరిశీలించాలి..**

రియల్ ఎస్టేట్ లావాదేవీల్లోకి ప్రవేశించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోయినపల్లి సిఐ తిరుపతి రాజు సూచించారు. ఏదైనా భూ సంబంధమైన ఆర్థిక ఒప్పందాలు చేసుకునే ముందు లేఅవుట్లు,అనుమతులు,పత్రాల నిజనిజాలు సంబంధిత అధికారులతో ధృవీకరించుకోవాలని ప్రజలను కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన
## - బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ సమీపంలో 378వ బూత్ నందు సేవా పక్వాడ్ లో భాగంగా బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్, రంగారెడ్డి జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ అలాగే మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఎలిమినేటి దేవేందర్ రెడ్డి గారు హాజరై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. స్వచ్ఛత అంటే కేవలం చెత్త తొలగించడం కాదు, ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శనం ప్రతి గృహం, ప్రతి వీధి, ప్రతి కాలనీ శుభ్రంగా ఉంటేనే రోగాల రహిత సమాజం ఏర్పడుతుంది. శుభ్రత వల్ల పర్యావరణం సంరక్షితమవుతుంది, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణం అందుతుంది. "స్వచ్ఛతలో భాగస్వామ్యం అవ్వడం దేశభక్తి యొక్క ప్రతిబింబం" అనే సంకల్పంతో ప్రతి పౌరుడు ముందడుగు వేయాలని ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్,ఎన్ను యాదిరెడ్డి, మోతీలాల్ నాయక్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి క్యారగాని అరవింద్, మంగపతి నాయక్, కళ్లెం మురళీధర్ రెడ్డి, మల్లేష్ కిరణ్ రాజ్, శ్రీను నాయక్, చైతన్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కాలనీవాసులు చురుకుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు.



# కుక్కలకు ప్రతి ఒక్కరు రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి

## బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** కుక్కలకు ప్రతి ఒక్కరు రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. కమిషనర్ %డ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛతా హి సేవలో భాగంగా కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ లు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కుక్కల వ్యాధి నుండి ప్రతి ఒక్కరిని రక్షించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాబిస్ వ్యాక్సిన్ వీది కుక్కలతో పాటు పెంపుడు కుక్కలకు వేయడం జరుగుతుందన్నారు. రాబిస్ ఫ్రీ తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణంలోని వేదికలకు ప్రతి ఒక్కరూ రాబిస్ వ్యాక్సినేషన్లు వేయించాలన్నారు. కుక్కల వ్యాధి నుంచి నివారణకు గాను ఈ టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ సంస్థ డాక్టర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ పర్వతాలు, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల దిగ్బంధనం జయప్రదం చేయండి

### విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్

### పింఛనుదారులంతా దిగ్బంధనానికి తరలిరావాలి



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు అంతా నేడు గ్రామపంచాయతీ కార్యాలయాల దిగ్బంధనం జయప్రదం చేయాలని విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ కోరారు. ప్రభుత్వం పింఛన్లు పెంచడం లేదని, కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని పింఛన్ల పెంపుపై కొత్త పింఛన్ల మంజూరిపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థమవుతుందన్నారు. దాదాపు 20 నెలలు గడుస్తున్న ఇప్పటికే పింఛన్ల పెంపు లేకపోగా పెంచుతామన్న పింఛన్లపై పింఛనదారులంతా తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెన్షన్ల పెంపుకై నిరసనగా గ్రామ పంచాయతీల దిగ్బంధన కార్యక్రమం విజయవంతమయ్యేందుకు గ్రామాల్లో విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ కమిటీలు బాధ్యత వహించాలని తద్వారా పింఛన్దారులంతా పెద్ద సంఖ్యలో దిగ్బంధనంలో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు. పంచాయతీల దిబ్బంధనంతో ఇప్పటికైనా ప్రభుత్వం పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సొసైటి బ్యాంకు చైర్మన్ బంగారు బాబు ను సన్మానించిన

## మాజీ జనరల్ సెక్రటరీ మల్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని నాదర్గుల్ భాగ్యనగర్ కో-ఆపరేటీవ్ సొసైటి బ్యాంకు చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బంగారు బాబు ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ జనరల్ సెక్రటరీ మల్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ జనరల్ సెక్రటరీ మల్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ వార్డ్ కాంటెస్ట్ టెడ్ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమ భూపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# నేటి యువతతోనే సమాజ అభివృద్ధి: భాస్కర్ రావు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** సమాజం మరింత అభివృద్ధి చెందాలంటే నేటి తరం యువతతోనే సాధ్యం అవుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాలల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, డాక్టర్ జీ. నాగయ్యలు పేర్కొన్నారు. సిద్దార్థ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో నేటి సమాజం ఉందని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నేటి యువత ఉత్తేజ వంతంగా కావాలని విద్యార్థులకు సూచించారు. గత రెండు దశబద్దాలుగా సిద్దార్థ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్తాయిలో ఉన్నారని వారికి తగ్గ స్థాయిలోకి చేరాలని నూతన విద్యార్థులకు సూచించారు. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా పట్టభద్రులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతిక విన్యాసాలతో అందరిని అకర్సింప జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఈ. మధుసూదన్ రావు, కళాశాల ప్రిన్సిపల్ ఏ. పద్మప్రియ, ఎన్. చంద్రశేఖర్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు సంవత్సరాల కల నిజమైంది సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

**అందెల శ్రీరాములు కి కృతజ్ఞతలు తెలిపిన సుల్తాన్‌పూర్ గ్రామస్తులు**

**బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన సుల్తాన్ గ్రామస్తులు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు ఉదయం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సు కు డ్రైవర్, కండక్టర్, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు శ్రీరాములు గారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించటమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు 6 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం నా కర్తవ్యం అని... ఇది ఒక ప్రారంభం మాత్రమే %–% గ్రామ అభివృద్ధి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉంది," అని పేర్కొన్నారు. ఈ బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోకల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందెల శ్రీరాములు అని ఆయన చేసిన నిరంతర కృషి, సంబంధిత అధికారులతో అనుసంధానం, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత ఫలంగా, ఈ రోజు సుల్తాన్‌పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ ,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పశువైద్య విభాగం అభివృద్ధికి, పశు సంపద సంక్షేమానికి తోడ్పడాలి

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**రాజేంద్రనగర్ లోని పివిఎన్ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ 5వ వార్షికోత్సవం**

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ**

**524 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు చేసిన గవర్నర్ విష్ణుదేవ్ వర్మ**









**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు పశువైద్య విభాగం అభివృద్ధికి, పశు సంపద సంక్షేమానికి తోడ్పడాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోనిపీ.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం తన 5వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించింది. ఇది విశ్వవిద్యాలయం విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్య ఘట్టం. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై 1 ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ స్నాతకోత్సవ ంలో 2023 జనవరి 1 నుండి 2024 డిసెంబర్ 31 వరకు పట్టభద్రులైన మొత్తం 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం వీరిలో 16 మంది పీహెచ్.డి. పట్టభద్రులు , 69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ పట్టభద్రులు, 345 మంది బ్యాచ్ లర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ పట్టభద్రులు, 54 మంది బి. టెక్ (డైరీ టెక్నాలజీ) పట్టభద్రులు, 40 మంది బాచిలర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టభద్రులు మరియు వివిధ విభాగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 25 బంగారు పతకాల ప్రదానంతో పాటు అధ్యాపకుల కృషిని గుర్తించి రెండు విశ్వవిద్యాలయ మెరిటోరియస్ టీచర్ అవార్డులను పీవీ నరసింహారావు పశువైద్య కళాశాల వైస్ ఛాన్సర్ జ్ఞాన ప్రకాష్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పి. వి. నర్సింహ రావు పేరుమీద ఏర్పాటు చేయబడిన ఈ విశ్వవిద్యాలయం యొక్క ఐదవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించడం నాకు గర్వకారణం అని, ఆయన ఆదర్శాలు విశ్వవిద్యాలయాన్ని ఎల్లప్పుడు సన్మార్గంలో నడిపిస్తుంటాయని పేర్కొన్నారు. ముందుగా ఈ అద్భుత మైలురాయిని చేరుకున్నందుకు పట్టభద్రులైన విద్యార్థులందరినీ అభినందించి, ఇది వారి విద్యా ప్రయాణం ముగింపును కాక కొత్త ఆరంభానికి నాందిని సూచిస్తుంది అని పేర్కొన్నారు . విద్యార్థులు పశువైద్య విభాగం అభివృద్ధికి, పశుసంపద సంక్షేమానికి తోడ్పడాలని వారిని కోరారు. పశువైద్యులు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, ప్రజారోగ్యం, పర్యావరణం మధ్య వారధిగా నిలుస్తారని, డైరీ టెక్నాలజిస్టులు పోషకాహారంలో ఆవిష్కరణలు, మన ఆహారం సురక్షితంగా, స్థిరంగా ఉండేలా చూసుకుంటారని, మత్స్య నిపుణులు మన జల వనరుల సంరక్షకులు, సంప్రదాయాన్ని సాంకేతికతతో మిళితం చేస్తూ ఆహార భద్రతకు తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు ఆనంద్, గుజరాత్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. మీనేష్ షా స్ఫూర్తిదాయకమైన స్నాతకోత్సవ ప్రసంగాన్ని అందిస్తూ పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగించడం గర్వకారణం అని, ముందుగా గ్రాడ్యుయేట్లు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, డాక్టోరల్ పట్టా గ్రహీతలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, వారి కృషి, అంకితభావంతో పాటు కుటుంబ సభ్యులు, అధ్యాపకుల సహకారం కూడా ప్రశంసించారు. వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండి, జాతీయ %కి 16% తోడ్పాటు అందించగా ఇందులో పశుసంవర్ధక రంగం వ్యవసాయ లో 31% మరియు దేశ లో 5.5% వాటా కలిగి ఉందని, పశువైద్య శాస్త్రాలు, పాడి పరిశ్రమ అభివృద్ధిలో నవకల్పనల ప్రాముఖ్యతను డాక్టర్ మీనేష్ షా వివరించారు, సవాళ్లను స్వీకరించి ఈ రంగంలో పరివర్తనను తీసుకురావాలని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించారు. భారతీయ పాడి, పశుసంపద పరిశ్రమలను బలోపేతం చేయడానికి సుస్థిర పద్ధతులు, సాంకేతిక పురోగతుల అవసరాన్ని ఆయన తన ప్రసంగంలో ప్రధానంగా పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్ తన హృదయపూర్వక ప్రసంగంలో, యూనివర్సిటీ సాధించిన విజయాలు, పశువైద్య విద్య, పరిశోధన మరియు విస్తరణ సేవలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉన్న నిబద్ధతను వివరించారు. తమ కఠోర శ్రమ, దృఢ సంకల్పాలకు పట్టభద్రులైన విద్యార్థులను అభినందించారు. సేవా, నవకల్పనల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారిని కోరారు. విశ్వవిద్యాలయ విద్యా కార్యక్రమాలు, పరిశోధనా కార్యక్రమాలు, సామాజిక విస్తరణలో ముఖ్య ఘట్టాలను వివరిస్తూ వైస్–ఛాన్సలర్ వార్షిక నివేదికను కూడా సమర్పించారు.

# మురుగును పరుగు పెట్టించిన పంచాయతీ కార్యదర్శి,

**ధారూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో పాఠశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఎన్నో రోజులుగా ఉన్న మురుగును ఎక్కడికి పంపాలో ఏ ఒక్కరు ఆలోచన చేయలేదు. ఎలాగైనా మురుగును పరుగు పెట్టించాలని గట్టి నిర్ణయంతో పంచాయతీ కార్యదర్శి, ప్రశాంత్ కుమార్. శుక్రవారం నాడు మురుగును తొలగించారు. గత 10, సంవత్సరాల్లో ఎవరు చేయని పనిని సులభంగా సఫాయి కార్మికుల సహాయంతో మురుగును పరుగు పెట్టించారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ వేయించారు. గతంలో ఎంతోమంది పంచాయతీ కార్యదర్శులు పని చేసిన ఈ మేజర్ సమస్యలకు ఎవరు పరిష్కారం చూపలేదు. కానీ ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ అనుకుంటే కానిది ఏముంది అని అనుకున్నాడో ఏమో కానీ సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి చేసినా పనికి గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.



# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**-రైతులకు పలు సూచనలు సలహాలు.**
**-జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం,రాజేంద్రనగర్ శాస్త్రవేత్త పవన్ చంద్రారెడ్డి,**



**ధారూర్ సెప్టెంబర్19( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని 2025,26, వాడాకాలం సీజన్ నందు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు పంపిణీ చేసిన నాణ్యమైన విత్తనాలు ప్రతి గ్రామానికి ప్రదర్శన క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి టి,రాజరత్నం,ప్రధాన శాస్త్రవేత్త రాజేంద్రనగర్ డాక్టర్ కె,పవన్ చంద్రారెడ్డి, వికారాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశం క్షేత్రస్థాయి పంటలను శుక్రవారం సందర్శించారు, వానాకాలంలో ప్రతి గ్రామానికి వరి ఆర్ఎన్ఆర్,5048రకం కందులు ఆశ రకం జొన్నలు పిఎస్ పివై 2 రకం చిరు పొట్లాలను సరఫరా చేశారు. మండల కేంద్రానికి చెందిన రైతులు చాకలి మహేష్,జి,మల్లేష్,పవన్, కంది పంటలను సాగు చేస్తున్నారు. అట్టి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి ప్రధాన శాస్త్రవేత్త పంట పొలాలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. అధిక మొత్తంలో రసాయన ఎరువులు వాడకుండా నానో యురోనియంను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్,సంజు రాథోడ్,రైతులు ప్రవీణ్ కుమార్ గౌడ్,రవి,సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# నావంద్గి దళితుల సీలింగ్ భూముల పట్టా పాత డాక్యుమెంట్స్ ఇవ్వాలని తహసిల్దార్ కి వినతిపత్రం అందించిన

**-కేవీపీఎస్ మండల అధ్యక్షులు ఎడ్ల సురేష్**



**బషీరాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 182/183 గల దళితుల సీలింగ్ భూముల పట్టాకు సంబంధించిన పాత పహానిలు డాక్యుమెంట్స్ ఇవ్వాలని సీలింగ్ భూములు తిరిగి తీసుకున్న సమయంలో రైతులకు ముందుగా ఇచ్చిన నోటీసులు పరిహారం వివరాలు ఇవ్వాలి, సీలింగ్ భూములను దళిత రైతుల అంగీకారంతో రాతపూర్వకంగా తీసుకున్న వివరాలను, దళితులకు ఇచ్చిన సీలింగ్ భూమిలో ఎర్ర మట్టి తవ్వకాలు చేస్తున్నారు ఏ శాఖల అనుమతితో ఇస్తున్నారు వాటి వివరాలు కూడా ఇవ్వాలని శుక్రవారం రోజు కేవీపీఎస్ మండల అధ్యక్షులు ఎడ్ల సురేష్ బషీరాబాద్ తహసీల్దార్ సాహిదా బేగం కి వినతిపత్రం అందించడం జరిగింది. దళితులను రోడ్డు పాలు చేశారు: ఎడ్ల సురేష్ గతంలో దళితులకు బ్రతకడానికి ఎలాంటి భూములు లేని కారణంగ నావంద్గి రైతులకు సీలింగ్ భూములు ఇవ్వడం జరిగింది. కొంత మంది రాజకీయ నాయకులు మోస పూరితంగ అభివృద్ధి పేరుతో ఎలాంటి పరిహారం కూడా ఇవ్వకుండా భూములను తిరిగి తీసుకొని నావంద్గి దళితులను రోడ్డు పాలు చేశారు ఇప్పటికైనా ఆ రైతులకు పట్టా పాసుబుక్కులు ఇవ్వాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే బీఆర్ఎస్ ప్రయత్నాలు

**- యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్**



**కోడంగల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ ఉనికి కాపాడుకునేందుకే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారని కొడగల్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ అన్నారు,కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొడంగల్ అభివృద్ధి జరుగుతుంటే సహకరించకుండా బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే మాట్లాడడం దూరంగా ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి కొడంగల్ -నారాయణ పేట ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్టును ప్రారంభిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేరు వస్తుందని ఉద్దేశంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అలాంటి ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చెప్పడం హాశస్పదంగా ఉందన్నారు, కోడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రంగాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే అభివృద్ధికి సహకరించకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు, కోడంగల్ నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తుంటే అభివృద్ధికి ఆటంకంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారారన్నారు, ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే రేవంత్ రెడ్డి తో సాధ్యమవుతుందని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందని ఈ ప్రాంత ప్రజలు గెలిపించుకోని అభివృద్ధి జరగాలని కోరుకుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికి కాపాడుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు, ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కోడంగల్ ప్రజల చిరకాల స్వప్నం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నెరవేరబోతోంది ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు సహకరించి కోడంగల్ అభివృద్ధికి సహకరించాలన్నారు, గ్రూప్ 1 ఉద్యోగాలను గతంలో బీఆర్ఎస్ అంగట్లో వస్తువుల అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందన్నారు, కోడంగల్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు రావన్నారు, ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు అభివృద్ధికి సహకరించకుండా అడ్డుకుంటామంటే రాబోయే రోజులలో మీ మనుగడ లేకుండా పోతుందన్నారు.

# శభాష్ ఆనంద్,

**– బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం నాడు కలిశారు. ప్రజా పాలనను గాలికి వదిలేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కక్షపూరిత రాజకీయాలకు పూనుకుని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందనే విషయంతో పాటు పలు ముఖ్యమైన విషయాలను కేటీఆర్ తో చర్చించిన మెతుకు ఆనంద్ చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ పనితీరును కొనియాడిన కేటీఆర్ వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు. తన నియోజకవర్గ ప్రజల పట్ల బాధ్యత మరియు చిత్తశుద్ధి కలిగిన నాయకుడిగా. ప్రతిపక్షంలో ఉండి కూడా నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆనంద్. ఉన్నత విద్యావంతుడై సుఖమయ జీవనం సాగించే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా సేవ మీద మమకారంతో ప్రజల కోసం శ్రమటోర్చి కష్టపడుతున్న వ్యక్తి. ప్రజాస్వామ్య వ్యవస్థలో తనకు ప్రజలు అప్పచెప్పిన ప్రతిపక్ష బాధ్యతలను అద్భుతంగా నిర్వహించడమే కాకుండా ప్రజా సంక్షేమం కోసం,వారి సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఆనంద్. అని కొనియాడారు .వికారాబాద్ నియోజకవర్గంలోని తన భారత రాష్ట్ర సమితి బృందంతో పాటు ఎప్పటికప్పుడు కొత్త నాయకులను తయారు చేసుకుంటూ సమన్వయ ంతో ముందుకెళ్తున్న నాయకుడు ఆనంద్. అని అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆదేశా లను తూచ తప్పకుండా పాటిస్తూ రాష్ట్ర ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం,అవినీతి మరియు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ వినూత్న రీతిలో నిరసనలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయడంలో గొప్ప పాత్ర పోసిస్తున్న ఆనంద్. ఈ సందర్భంగా కేటీఆర్ పనితీరును అభినందించారు.



# రెడ్డి పల్లి, అప్పాజీగూడ రైతులను సందర్శించిన వ్యవసాయ అధికారి సునీల్ కుమార్



**మొయినాబాద్ : సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండల పరిధిలోని శుక్రవారం ఉదయం రెడ్డిపల్లి మరియు అప్పాజీ గూడ రైతులను సందర్శించిన వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కుమార్, రైతుల పొలంలో దగ్గరికి వెళ్లి రైతులు వేసిన పంటల వివరాలు సేకరించి, వానకాలంలో వేసిన పంట వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకు సూచనలు అందించారు, ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కుమార్ రెడ్డిపల్లి రైతులు పాల్గొన్నారు,

# షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మై ఫ్యాషన్ ఫ్యాక్టరీ షాపింగ్ మాల్ ను శుక్రవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువకులు స్వయం ఉపాధి కొరకు వ్యాపారాల రంగంలో ముందుకు సాగుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించడం మంచి విషయమని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మెహమూద్ అలీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి ఆవు మృతి



**పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో తుంపల్లి చిన్న నర్సయ్య కు చెందిన ఆవు పిడుగు పడడంతో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు చనిపోయింది. తుంపల్లి చిన్న నర్సయ్య వ్యవసాయ పొలం వద్ద పిడుగు పడి ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీళ్ల పర్యంతమయ్యారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# సెప్టెంబర్ 24 లోపు ఓటర్ల వివరాలు సమర్పిస్తాం

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** కేటగిరీల వారిగా ఓటర్ల వివరాలను సెప్టెంబర్ 24 లోపు నివేదికలను సమర్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం ఓటరు జాబితా కేటగిరీలపై చేపట్టాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ పలు సూచన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, కేటగిరీల వారిగా చేపడుతున్న అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్ లకు వివరించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని 2025 వరకు నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందని గడువులోగా పూర్తి సమాచారాన్ని కేటగిరీల వారిగా సమాచారాన్ని రూపొందించి 2026 ఎస్ఐఆర్ కు సమర్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మంగీలాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తాసిల్దార్ లు లక్ష్మీనారాయణ, రవీందర్ లు పాల్గొన్నారు.